క్లుప్తంగా

250 మందికి కంటి వైద్య పరీక్షలు



వైద్య శిబిరంలో పాల్గొన్న మహిళలు, కోరమాండల్ అధికారులు

మల్కాపురం: జీవీఎంసీ 58వ వార్డు ఎదురవాని పాలెంలో కోరమాండల్ ఇంటర్ నేషనల్ సంస్థ సౌజన్యంతో ఆదివారం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. కోరమాండల్ డీజీఎం (హెచ్ఆర్)రెడ్డిపల్లి శ్రీనివాసరావు శిబిరాన్ని ప్రారంభించారు. సుమారు 250 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా శస్త్ర చికిత్సలు చేయనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో సంస్థ డిప్యూటీ మేనేజర్ వెంకటరమణ,మేనేజర్ శ్రీకాంత్, ఎదురవానిపాలెం గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ఘనంగా తోట పోలమాంబ పండగ



తోటపోలమాంబ ఆలయంలో పూజలు చేస్తున్న ఆడారి ఆనంద్‌కుమార్

గోపాలపట్నం: బాజీ జంక్షన్‌లో తోట పోలమాంబ అమ్మవారి పండగ ఆదివారం ఘనంగా జరిగింది. ఉదయం నుంచి భక్తులు హాజరై అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి వైఎస్సార్ సీపీ పశ్చిమ సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ ప్రత్యేక పూజలు చేశారు. జీవీఎంసీ కోఆప్షన్ సభ్యుడు బెహరా భాస్కరరావు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. సాయంత్రం ప్రధాన రహదారిలో ఏర్పాటు చేసిన పరస ఆకట్టుకుంది. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

భైరవస్వామికి విశేష పూజలు



భైరవస్వామికి పూజలు నిర్వహిస్తున్న అర్చకుడు

సింహాచలం: అమావాస్య పురస్కరించుకుని భైరవవాకలోని భైరవస్వామి దర్శనానికి ఆదివారం భక్తులు పోటెత్తారు. తెల్లవారుజామున 4 గంటల నుంచి సాయంత్రం వరకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి భైరవుడిని దర్శించుకున్నారు. అమృతకలశాలు సమర్పించి మొక్కు తీర్చుకున్నారు. అర్చకులు స్వామికి పంచామృతాభిషేకాలు, విభూదితో అభిషేకం నిర్వహించారు. విశేషంగా హారతులు అందజేశారు. ఆలయానికి వెళ్లే రెండు కిలోమీటర్ల దారి భక్తజన సంద్రంగా మారింది.

ఆహా ఏమి రుచి



ఎస్‌పీడీ సెంటర్‌లోని ఫుడ్‌కోర్టులో దుకాణాలు

- స్ట్రీట్ ఫుడ్‌కు పెరిగిన క్రేజ్
- ఎస్‌పీడీ వాసులకు అందుబాటులో ఫుడ్ కోర్టు
- ఒకే చోట విభిన్న వంటకాలు
- వీధి వ్యాపారులకు ఉపాధి చూపేలా జీవీఎంసీ ఏర్పాట్లు



నోరూరిస్తున్న చేపలు



వెరైటీ నాన్‌వెజ్ వంటకాలు



జ్యూస్ పాయింట్లు

విశాఖ విద్య: వారాంతాలను ఆనందంగా గడిపేందుకు విశాఖ నగర వాసులు ప్రాధాన్యం ఇస్తున్నారు. సాయంత్రం వేళ అలా షికారుకెళ్లి బయట దొరికే ఫుడ్ తినేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఈ నేపథ్యంలో నగరంలో రెస్టారెంట్‌ల సంఖ్య రోజు రోజుకూ పెరుగుతోంది. ఇటీవల కాలంలో రెస్టారెంట్లకు బదులు స్ట్రీట్ ఫుడ్ వైపు నగర వాసులు మక్కువ చూపుతున్నారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో ప్రకృతిని ఆస్వాదిస్తూ నచ్చిన వంటకాన్ని చేయించుకొని రుచి చూస్తున్నారు. దీంతో అన్ని వర్గాల ప్రజానీకానికి పసందైన రుచులు అందుబాటులోకి తీసుకొచ్చేలా నగర పాలక సంస్థ అధికారులు 'ఫుడ్ కోర్టు'లను ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటికే నగరంలోని జైల్‌రోడ్‌లో ఏర్పాటు చేసిన ఫుడ్ కోర్టుకు ఆహార ప్రియుల నుంచి మంచి ఆదరణ లభిస్తోంది. దీనికి కొనసాగింపుగా ఎస్‌పీడీ సెంటర్‌లో మరో ఫుడ్ కోర్టు ఏర్పాటు చేశారు.

ఎస్‌పీడీ ప్రాధాన్యం దృష్ట్యా

నగరంలో ఎస్‌పీడీ కూడలికి ఎంతో ప్రాధాన్యం ఉంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన పలు కార్యాలయాలు ఈ ప్రాంతంలో ఉన్నాయి. ఓ వైపు గాజువాక, మరో వైపు పెందుర్తి, ఇంకో వైపు ఆర్టీసీ బస్టాండ్, మర్రిపాలెం ఏరియాలకు ఎస్‌పీడీ మీదగానే రాకపోకలు సాగించాలి. దీంతో ఎస్‌పీడీ సెంటర్ నిత్యం జనసంచారంతో రద్దీగా ఉంటుంది. ఇలాంటి చోట ఫుడ్ కోర్టు ఏర్పాటు చేస్తే బాగుంటుందని డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ నగర పాలక సంస్థ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఎస్‌పీడీ ఫ్లై ఓవర్‌కు సమీపంలో మర్రిపాలెం వైపు వెళ్లే దారిలో ఫుడ్ కోర్టు ఏర్పాటు చేశారు.

పసందైన రుచులు

ఎస్‌పీడీ ఫుడ్ కోర్టులో ప్రస్తుతం 25 దుకాణాలు నిర్వహిస్తున్నారు. ఎస్‌పీడీ సెంటర్‌లో చాలా కాలం నుంచి ఫుట్‌పాత్‌లపై ఆహార పదార్థాల విక్రయాలు జరిపే వారికి ఫుడ్ కోర్టులో అవకాశం కల్పించారు. ఫుడ్‌కోర్టుకు మరింత ఆదరణ వచ్చేలా దుకాణాల నిర్వాహకులు రుచికరమైన వంటకాలను సిద్ధం చేస్తున్నారు. ఫుడ్ కోర్టుకు వచ్చిన వారు ఎలాంటి వంటకం కావాలన్నా తయారు చేసి, అందించేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. ఆహారపదార్థాలను పరిశుభ్రమైన వాతావరణంలో తయారు చేసేలా జీవీఎంసీ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ, తగిన సూచనలు ఇస్తున్నారు. సాయంత్రం 4గంట నుంచి రాత్రి 11 గంటల వరకు ఫుడ్ కోర్టు అందుబాటులో ఉంటుంది.



ఫుడ్‌కోర్టులో సందడి

స్పెషల్ ఎగ్‌రోల్ చేస్తా



ఎస్‌పీడీ సెంటర్‌లో ఫుట్‌పాత్‌పై చాలా కాలం నుంచి బండిపెట్టుకొని జీవిస్తున్నాను. నేను తయారు చేసే ఎగ్‌రోల్ ఇష్టంగా తినేందుకు చాలా మంది వస్తారు. ఫుడ్‌కోర్టులో దుకాణం పెట్టుకునేందుకు అవకాశం ఇచ్చారు. రోజుకు వెయ్యి రూపాయల వరకు ప్రస్తుతం అమ్ముతున్నాను. ఎక్కువ మంది వస్తే బాగా గిట్టుబాటు అవుతుంది.

– ఎండీ.ఆలమ్

ఆదరణ బాగుంది



ఫుడ్ కోర్టుకు ఇప్పుడిప్పుడే ఆదరణ కనిపిస్తోంది. రానున్న రోజుల్లో ఇంకా బాగా జనం వస్తారని అనుకుంటున్నాం. పావుబాజీ స్పెషల్‌గా చేస్తాను. అందుకే నా వద్ద తినేందుకు ఎక్కువ మంది వస్తారు. ప్రస్తుతం రోజు రూ.3 వేల వరకు అమ్ముతున్నాను. ఫుడ్ కోర్టులో అవకాశం కల్పించడం సంతోషంగా ఉంది.

–ఎస్.రమేష్

ఫుడ్ కోర్టు ఏర్పాటు సంతోషకరం



ఫాస్ట్‌ఫుడ్ దుకాణాలు అన్నీ ఒకే చోట ఉండేలా ఫుడ్ కోర్టు ఏర్పాటు చేయటం సంతోషం. మా వద్ద రుచికరమైన వంటకాలు తయారు చేస్తాం. మున్సిపాలిటీ వాటర్ ట్యాప్‌లు ఏర్పాటు చేస్తే దుకాణాల నిర్వహణకు సౌకర్యవంతంగా ఉంటుంది.

– ఎస్. కుమార్

జగన్‌తోనే పేద కుటుంబాల్లో వెలుగు



లబ్ధిదారులకు పట్టాలు అందిస్తున్న ఆడారి ఆనంద్‌కుమార్



కార్యక్రమంలో పాల్గొన్న లబ్ధిదారులు, కార్యకర్తలు

- వైఎస్సార్‌సీపీ పశ్చిమ సమన్వయకర్త ఆనంద్‌కుమార్
- గోపాలపట్నంలో సందడిగా ఇళ్ల పట్టాల పంపిణీ

గోపాలపట్నం: పేదల కుటుంబాలు ఆనందం ఉండాలంటే జగనన్న మళ్లీ ముఖ్యమంత్రి కావాలని వైఎస్సార్‌సీపీ పశ్చిమ నియోజకవర్గ సమన్వయ కర్త ఆడారి ఆనంద్ కమార్ అన్నారు. ఆదివారం గోపాలపట్నంలో జగనన్న ఇళ్ల లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ పత్రాలు అందించారు. ఈ సందర్భంగా ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ టీడీపీ హయాంలో ఇళ్లు ఇస్తామని డబ్బులు కట్టించుకుని మోసం చేశారన్నారు. దీంతో తమకు ఇల్లు వస్తుందో రాదో అన్న భయం లబ్ధిదారుల్లో ఉండేదన్నారు. గడపగడపకు మన ప్రభుత్వంలో చాలా మంది తనతో చెప్పిన విషయాలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్ దృష్టికి తీసుకువెళ్లడంతో వెంటనే స్పందించి టిడ్కో ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేశారన్నారు. ఇళ్ల స్థలాలు రిజిస్ట్రేషన్ చేసి అందిస్తున్నామన్నారు. త్వరలో నిర్మాణంలో ఉన్న ఇళ్లను చూసి వచ్చేందుకు ఏర్పాట్లు చేస్తానని తెలిపారు. ప్రజలకు మేలు చేసే ప్రభుత్వం జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వమని చెప్పారు.

వారి మాటలు నమ్మవద్దు

చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్‌కు ప్రజల సంక్షేమ పట్టదని విమర్శించారు. వాళ్లకు అధికారమే కావాలని దుయ్యబట్టారు. ప్రజలకు మంచి చేశామని, మంచి చేస్తామని చెప్పుకోలేని వారి మాటలు నమ్మవద్దు అని కోరారు. అర్హతే ప్రామాణికంగా పథకాలు అందిస్తున్న జగన్‌మోహన్‌రెడ్డికి అంతా అండగా నిలవాలని పిలుపునిచ్చారు. జీవీఎంసీ 89, 90, 91, 92 వార్డుల పరిధిలో 2989 మంది లబ్దిదారులకు ఇళ్ల పట్టాలు అందించామని తెలిపారు. ఒక్కో స్థలం సుమారు రూ.10 లక్షలు విలువ ఉంటుందన్నారు.

డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ మాట్లాడుతూ పేదలకు ఇల్లు అందించే కార్యక్రమాన్ని టీడీపీ ఓట్ల రాజకీయాలకు వాడుకుందని విమర్శించారు. ఇప్పటి వరకు గణబాబు దొంగ ఓట్లతోనే గెలిచారని, ఇపుడు ఆ పరిస్థితి లేదని అన్నారు. అందకే వారిలో భయం పట్టుకుందని ఎద్దేవా చేశారు.

జోనల్ కమిషనర్ హేమవతి మాట్లాడుతూ సచివాలయాలు, వలంటీర్ వ్యవస్థల వల్ల ప్రజలకు పరిపాలన ఎంతో చేరువయిందన్నారు. ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ కూడా సచివాలయాల్లో సులువుగా జరిగాయని తెలిపారు. జీవీఎంసీ కోఆప్షన్ సభ్యుడు భెహరా భాస్కరరావు మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వం వస్తే ఇప్పుడున్న ప్రభుత్వ పథకాలు తీసేస్తారని తెలిపారు. మంచి చేస్తున్న ప్రభుత్వానికి మనమంతా మద్దతుగా నిలవాలని కోరారు. ఈ ఎన్నికల్లో మాయదారి మాటలకు మోసపోకుండా మంచి చేసిన వైఎస్సార్‌సీపీని గెలిపించుకోవాలని కొరారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బీఎస్ కృష్ణ, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు పేడాడ రమణి కుమారి, వార్డు అధ్యక్షులు గుజ్జెట్టి శ్రీనివాసరావు, అప్పలస్వామి నాయుడు, అయితంశెట్టి రేణుకా గోపాల కృష్ణ, చుక్క ప్రసాదరెడ్డి, నమ్మి వెంకటకృష్ణ మూర్తి యాదవ్, క్లస్టర్ ఇన్‌చార్జి గేదెల మురళీ కృష్ణ, పీఏసీఎస్ చైర్మన్ ఆళ్ల పైడిరాజు, నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

సంక్షేమ సారథికి అండగా నిలవండి



60వ ఇందిరాకాలనీలో ప్రభుత్వ పథకాల లబ్ధి బ్రోచర్‌ను అందిస్తున్న కార్పొరేటర్ పి.వి.సురేష్



61వ వార్డు మల్కాపురంలో లబ్ధిదారులతో కార్పొరేటర్ కొణతాల సుధ

మల్కాపురం: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పలు పథకాలతో పేదల జీవితాల్లో వెలుగులు నిండాయని 60వ వార్డు కార్పొరేటర్ పీవీ సురేష్ అన్నారు. ఆయా పథకాల వల్ల పొందిన లబ్ధిని గడప గడపకు వెళ్లి వివరించారు. ఇందిరాకాలనీ,బర్మాకాలనీ,జవహర్‌నగర్ ప్రాంతాల్లో డోర్ టు డోర్ ఆయా ప్రాంతాల గృహసారథులు,సచివాలయాల కన్వీనర్లతో కలిసి వెళ్లి రాష్ట్రానికి జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ఎందుకు సీఎం కావాలో వివరించారు.

- 61వ వార్డు మల్కాపురం,ప్రకాష్‌నగర్,ఆర్‌కేపురం ప్రాంతాల్లో వార్డు కార్పొరేటర్ కొణతాల సుధ పాల్గొని ప్రభుత్వ పథకాలను వివరించారు.కార్యక్రమంలో పార్టీ నాయకులు,గృహసారథులు,కన్వీనర్లు పాల్గొన్నారు.

గడప గడపకూ సంక్షేమ పథకాలు



సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తున్న సచివాలయ కన్వీనర్లు

సింథియా: జీవీఎంసీ 40వ వార్డు పరిధిలోని పలు ప్రాంతాల్లో వైఎస్సార్‌సీపీ పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ ఆదేశాల మేరకు వార్డు కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఆదివారం చెప్తాడంటే.. చేస్తాడంతే కార్యక్రమం నిర్వహించారు. సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లు గడప గడపకు వెళ్లి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను వివరించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని భరోసా కల్పించారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ వైఎస్సార్‌సీపీకి ఓటు వేసి నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఆడారి ఆనంద్‌కుమార్‌ను గెలిపించి, సీఎం జగన్‌కు కానుకగా ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

అపూర్వ కలయిక



పూర్వ విద్యార్థులు

మల్కాపురం: పూర్వ విద్యార్థుల కలయిక అట్టహాసంగా సాగింది. నాటి జ్ఞాపకాలను నెమర వేసుకుంటూ ఉత్సాహంగా గడిపారు. జీవీఎంసీ 61వ వార్డు మల్కాపురం జీవీఎంసీ ఉన్నత పాఠశాలలో 1992 సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న విద్యార్థులు ఆదివారం కలుసుకున్నారు. తొలుత వీరంతా చదువుకున్న పాఠశాలకు వెళ్లి పాఠశాల గదులు, మైదానం చూసి నాడు వారు అక్కడ చేసిన సందడి,చదువు అంశాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం వీరు యారాడలో భోజనాలు చేసి సందడి చేశారు. బూస అప్పలరెడ్డి,రాజు,కామేష్ తదితులు పాల్గొన్నారు.

ప్రజా సంకల్పానికి కేంద్రం తలవంచక తప్పదు



ఉక్కు దీక్షలో కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతున్న పోరాట కమిటీ నాయకులు

కూర్మన్నపాలెం : ప్రజల సంకల్పం బలంగా ఉన్నంత కాలం పోరాటాల పురిటి గడ్డ అయిన విశాఖ ఉక్కు పట్ల కేంద్ర ప్రభుత్వం ఎన్ని ఎత్తుగడలు వేసిన ప్రజా ఉద్యమాల ముందు తలవంచక తప్ప దని ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు అన్నారు. ఈ మేరకు 1,123వ రోజు కూర్మన్నపాలెం కూడలిలోని స్టీల్‌ప్లాంట్ ఆర్చి వద్ద నిర్వహిస్తున్న ఉక్కు రిలే నిరాహార దీక్షలో సంస్థకు చెందిన పలు విభాగాల కార్మికులు, హెచ్ యం యస్ యూనియన్ నాయకులు పాల్గొని దీక్షకు సంఘీభావం తెలుపుతూ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పోరాట నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ విధ్వంసకర ప్రయత్నాలకు అండగా ఉంటూ వాటిని అమలు జరిపే అధికారులుకు తగిన గుణపాఠం నేర్పుతామన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వరంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేందుకు తహతహలాడుతోందని, విశాఖ ఉక్కు జోలికి వస్తే కాంట్రాక్ట్ కార్మి కులు, నిర్వాసితులు,ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదన్నారు. విశాఖ ఉక్కును కొనడానికి ఎవరు ముందకు వచ్చిన అడ్డుకుంటామని, పోరాటాలు, ప్రాణత్యాగాల ద్వారా ఏర్పడిన సంస్థను ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రైవేట్‌పరం కాన్వీమన్నారు. ఈ కార్యక్రమంలో పోరాట కమిటీ నాయకులు, హెచ్.యం.యస్ యూనియన్ ప్రతినిధులు, ఇతర కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

నేడు మహిళా ఉద్యోగుల నిరసన

ఉక్కునగరం: స్టీల్‌ప్లాంట్ యువ ఉద్యోగినుల ఆధ్వర్యంలో సోమవారం నిరసన కార్యక్రమం ఏర్పాటు చేశారు. నూతన వేతనాల అమలు కోసం యువ ఉద్యోగులు వివిధ రూపాల్లో నిరసన తెలుపుతున్నారు. వేతనాల అమలుపై యాజమాన్యంపై ఒత్తిడి తెచ్చే కార్యక్రమాల్లో భాగంగా ఈసారి మహిళా ఉద్యోగులు ప్రత్యేకంగా నిరసన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఉదయం 8 నుంచి 9 గంటల వరకు ఎల్‌డీసీ విభాగం వద్ద నిర్వహించనున్న కార్యక్రమంకు యువ ఉద్యోగులందరూ హాజరు కావాలని నిర్వాహకులు కోరారు.

ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో చైతన్య సదస్సులు



చైతన్య సదస్సులో మాట్లాడుతున్న ఇ.పి.ఎస్.భాగ్యలక్ష్మి

సింథియా: సెయింట్ ఆన్స్ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా శిబిరాల్లో ఆదివారం పలు అంశాలపై చైతన్య సదస్సులు నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ యూనిట్–1 ఆధ్వర్యంలో 63వ వార్డు క్రాంతినగర్‌లో జీవన నైపుణ్యాలపైన, యూనిట్–2 ఆధ్వర్యంలో 62వ వార్డు ప్రకాష్‌నగర్‌లో వినియోగదారుల హక్కులపైన, యూనిట్–3 ఆధ్వర్యంలో 62వ వార్డు త్రినాథపురంలో యువజన సమస్యలపై చైతన్య సదస్సులు జరిగాయి. ముందుగా సాయిత్రి బాయిపూలే వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. పౌర హక్కుల సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీరామమూర్తి, వినియోగదారుల సేవా సంఘం మల్కాపురం అధ్యక్షుడు మనోహర్, ప్రముఖ రచయిత కె.సత్తిబాబు, జితేంద్ర, భానోజీరావు తదితరులు శిబిరాలను సందర్శించి యువతను ఉద్దేశించి మాట్లాడారు. 12 మంది యువజన సంఘ ప్రతినిధులు యువజన సమస్యలపై ప్రసగించారు. అనంతరం ప్రతి శిబిరంలోను వక్తృత్వ, వాద–ప్రతివాద పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలను జాతీయ సేవా పథకం అధికారి ఇ.పి.ఎస్.భాగ్యలక్ష్మి, వై.అనసూయదేవి, వి.అంజలీదేవి పర్యవేక్షించారు.

విశాఖ బంజారా అసోసియేషన్ నూతన కార్యవర్గం

ఉక్కునగరం: విశాఖ బంజారా వెల్ఫేర్ అసో సియేషన్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. ఆదివారం ఉక్కునగరం స్వర్ణజయంతి పార్కులో అసోసియేషన్ వార్షిక సాధారణ సమావేశం నిర్వహించారు. అసోసియేషన్ లెక్కలను ఆమోదించారు. అనంతరం జరిగిన నూతన కార్యవర్గ ఎన్నిక కార్యక్రమంలో అధ్యక్షుడిగా బీఎంకే నాయక్, ప్రధాన కార్యదర్శిగా బానోత్ కృష్ణ, కోశాధికారిగా రత్నకుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బి.శివరాం, సంయుక్త కార్యదర్శిగా డి.రాజు నాయక్, ఉపాధ్యక్షుడిగా ఎ.తిరుపతి నాయక్, సంయుక్త కార్యదర్శిగా ఆర్.తిరుపతి నాయక్‌తో పాటు 11 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఎస్. హనుమంతు నాయక్, బి. బాలాజి, ఎం.లక్ష్మణ్, ఆర్.శంకర నాయక్, ఎస్.బలరామ్ ఎలక్షన్ కమిటీగా వ్యవహరించిన కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు పలువురు పాల్గొన్నారు.

BEFORE THE HONOURABLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM

SOP. 09 OF 2024

BETWEEN:-

Andiboina Pushpa Latha & 2others. ... Petitioners

And

SAHARA CREDIT COOPERATIVE SOCIETY LIMITED, Rep by its manager, Lucknow. & another. ..... Respondents

PUBLIC NOTICE

It is hereby informed to the public at large that, my clients Andiboina Pushpa Latha and others have filed the above numbered SOP to declare the petitioners are the successors of the estate of the deceased/late Andiboina Eswara Rao i.e.,F.D.R. amount of Rs.50,000/- invested in SAHARA CREDIT COOPERATIVE SOCIETY LIMITED, Gajuwaka, Vsp. The above matter is posted to 15-03-2024. If anybody is having any objection in respect of the above matter, may appear in person or through advocate before the above said court on the said date, failing which, the matter will be determined according to law.

SUNKARI SASI KALA, BANDI LAZARUS
Advocates, VSP-08
7893199205, 9603781537

Visakhapatnam. date:10-03-2024

